# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్డీవో చంద్రకళ

చేవెళ్లటౌన్, మే 5 : ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. సోమవారం చేవెళ్లలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామానికి చెందిన ఓ వృద్ధుడి పేరు మీద ఉన్న భూమిని ఆయన కొడుకు చేసుకుని తనను సరిగా చూడడం లేదని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సంధ్య, రాజేందర్, ఆపరేటర్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి



చాంద్‌ఖాన్ గూడలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ హరిప్రసాద్

మంచాల, మే 5: క్రీడలతో యువత మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయని బీఆర్‌ఎస్ మండల నాయకుడు, మాజీ సర్పంచ్ నౌసు హరిప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అస్మత్‌పూర్ పంచాయతీ అనుబంధ గ్రామమైన చాంద్‌ఖాన్ గూడలో గొడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ టోర్నమెంట్‌లో 9 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం



బాధితులకు ఆర్థికసాయం అందజేస్తున్న పెయింటర్ యూనియన్ సభ్యులు

ఆమనగల్లు, మే 5 : మండల పరిధిలోని మహ్మద్ మస్తాన్, దాస్రు పెయింటింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వారు అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న పెయింటర్ యూనియన్ సభ్యులు బాధితులను పరామర్శించి రూ.20వేలు అందజేశారు. కార్యక్రమంలో పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు వస్పుల మహేశ్, ఉపాధ్యక్షుడు గత్తరి మహేశ్, కోశాధికారి పాతకోట వెంకటేశ్, గౌరవ అధ్యక్షుడు మహ్మద్ సయ్యద్, యూనియన్ సభ్యులు దావ నందు, తోట జంగయ్య, దార వెంకటేశ్, వస్పుల సుధాకార్, మహేశ్, గోరటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



యాచారం:విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో పాండురంగారెడ్డి



కేశంపేట : శిక్షణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

యాచారం, ఏప్రిల్ 5 : వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని చింతపట్లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని సోమవారం ఎంఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఇంగ్లిష్, మ్యాథ్స్‌పై అవగాహన, స్పోర్ట్, యోగా తదితర వాటిపై ఉచితంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాబేర్, అంజయ్య, శ్రీకాంత్, జగన్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపేటలో..**

**కేశంపేట:** మండల పరిధిలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును సోమవారం మండల విద్యాధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. మండలంలోని కేశంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పాపిరెడ్డిగూడ, కొత్తపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలంగాణ రైసింగ్ ఉచిత వేసవి శిక్షణా శిబిరాలు కొనసాగుతున్నాయన్నారు. కొత్తపేటలో 40మంది విద్యార్థులు పాపిరెడ్డిగూడలో 45మంది, కేశంపేటలో 20మంది విద్యార్థులతో శిక్షణ ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జనహృదయ నేత జన్మదిన వేడుకలు



కడ్తాల్ : మాజీ మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



చేవెళ్ల రూరల్ : మాజీ మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ శంకర్‌పల్లి మండల ఉపాధ్యక్షుడు మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి

- మాజీ మంత్రి సబితారెడ్డికి వెల్లువెత్తిన శుభాకాంక్షలు
- పుష్పగుచ్ఛాలు అందజేసి, కేకులు కట్ చేసి సంబురాలు
- పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

కడ్తాల్, మే 5 : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి సోమవారం పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. హైదరాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో సబితా రెడ్డిని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కలిసి పుష్పగుచ్ఛంతోపాటు పూల మొక్కను అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాడ్గుల్ పీఏసీఎస్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, శ్రీరామ్ రెడ్డి, జయేందర్‌ముదిరాజ్, అంబయ్యయాదవ్, వీరయ్య, చంద్రమౌళి, లచ్చిరాం నాయక్, సురేశ్, రవి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

**చేవెళ్ల రూరల్ :** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా శంకర్‌పల్లి మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లెల గూడలోని యాదవ రెడ్డి గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో బీఆర్‌ఎస్ పార్టీ శంకర్‌పల్లి మండల ఉపాధ్యక్షుడు మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి మొక్కలు అందజేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డ అంటే గుర్తుకొచ్చే నాయకుడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని, చేవెళ్ల నియోజకవర్గంతో సబితా ఇంద్రారెడ్డి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, ప్రముఖ న్యాయవాది ఉపేందర్ రెడ్డి, మహాలింగాపురం మాజీ సర్పంచ్ గండు మాణిక్య రెడ్డి, వ్యాపారవేత్త పార్శి బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు రాజు నాయక్, భవాని యాదగిరి, నాయకులు మాచన్నగారి విష్ణువర్ధన్ రెడ్డి, మాచన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, కుమార్, జాఫర్, కొంగల మల్లేశ్, నర్సింగ్‌రావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్ :** మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెల గూడలో మాజీ మంత్రిని కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, నాయకులు కృష్ణ, రాంప్రసాద్, ఎల్లయ్య పాల్గొన్నారు.

**మొయినాబాద్ :** మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బీఆర్‌ఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివెళ్లి సబితాఇంద్రారెడ్డిని నగరంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సుధాకర్‌యాదవ్, కోట్ల నరోత్తంరెడ్డి, సీనియర్ నాయకులు దేశ ఆంజనేయులు, నర్సింహారెడ్డి, జయవంత్, గణేశ్‌రెడ్డి, గడ్డం అంజిరెడ్డి, ఎం రవియాదవ్, అంజయ్యగౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, దర్శన్, నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆమెను కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, నాయకులు వెంకటేశ్, గణేశ్ ఉన్నారు.

## రైతులను ఆదుకున్న ఏకైక పార్టీ బీఆర్‌ఎస్

ఆమనగల్లు, మే 5 : దేశంలోనే రైతులను ఆదుకున్న ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ అని పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల అకాల వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో బీఆర్‌ఎస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అనడం సరి కాదన్నారు. రైతులను ఆదుకోవాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ధాన్యం భద్రపరచడానికి వ్యవసాయ మార్కెట్ అధికారులు టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడం, హమాలీల సంఖ్య తక్కువగా ఉండడం, తేమ శాతం సరిగ్గా ఉన్న వడ్లు తూకం వేయకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసిపోయిందన్నారు. ఈ విషయమై బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడితే రాజకీయాలు చేస్తున్నారని అనడం సరి కాదన్నారు.

## పభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**ప్రిన్సిపాల్ కాంచనలత**



చేవెళ్లటౌన్, మే 5 : చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. మొదటి విడుత ఆప్షన్స్ ఇచ్చుకోవడానికి ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులో ఉందన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాలలో బీఏ (ఇంగ్లిష్, తెలుగు మీడియం), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్), బీఎస్సీ (లైఫ్ సైన్స్), బీఎస్సీ (ఫిజికల్ సైన్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో దోస్త్ కోడ్ 12041 అని తెలిపారు. కళాశాలలో అన్ని సబ్జెక్టులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు సమర్థవంతంగా బోధిస్తున్నారని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9490117490, 8328176599 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడి సాధించాలి



తుర్కయాంజాల్ :రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు



కడ్తాల్: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



కొత్తూరు : మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

తుర్కయాంజాల్, మే 5 : రైతులందరూ పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలను పాటించి అధిక దిగుబడి సాధించాలని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్‌చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. సోమవారం తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారు పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్ సంజీవరెడ్డి, మండల వ్యవసాయధికారి పల్లవి, వ్యవసాయ శాస్త్రవేత్త అరుణ, రైతులు కందాడి లక్ష్మారెడ్డి, బలదేవరెడ్డి, శేఖర్‌రెడ్డి, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

**పంటల సాగులో రైతులు మెళకువలు పాటించాలి**

**కడ్తాల్ :** పంటల సాగులో రైతులు మెళకువలు పాటించాలని, అధికారులు సూచనల మేరకే రసాయనాలు వాడాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం–రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా డీసీసీబీ చైర్మన్, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు విద్యాసాగర్, సయ్యద్ అహ్మద్ హుస్సేన్, మాధవి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, ఏఎంసీ చైర్‌పర్సన్ గీతముదిరాజ్, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్, వీరయ్య, నరేశ్‌నాయక్, ఏడీఏ అరుణకుమారి, ఏవో శ్రీలత, ఏఈవోలు కశ్యప్, అభినవ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనూష, నాయకులు హన్మానాయక్, చందోజీ, జంగారెడ్డి, బీచ్యానాయక్, భీక్యానాయక్, బాలరాజు, సత్యం, రైతులు పాల్గొన్నారు.

**ఇన్ముల్‌నర్వలో..**

**కొత్తూరు :** రశీదులను భద్రపరచాలి.. కష్టకాలంలో నష్టపరిహారం పొందాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వలో జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాయలం ఆధ్వర్యంలో రైలు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహంచిరారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీపీఐ జెండాల ఆవిష్కరణ



మంచాలలో సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న నర్ల శ్రీశైలం

మంచాల, మే 5 : మే డేను పురస్కరించుకొని మండల పరి ధిలోని జాపాల, చీదేడు, మంచాల గ్రామాల్లో సోమవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జెండాళను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకుడు నర్ల శ్రీశైలం మాట్లాడుతూ.. మే ఒకటో తేదీ నుంచి 9వరకు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో సీపీఐ జెండా లను ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండీ అలీమద్దీన్, పోచమోని నీలమ్మ, బండికంటి బాలయ్య, మేకల రామకృష్ణ, అనంతరెడ్డి, మల్లయ్య గౌడ్, గునుగుల జంగయ్య, ఆంబోత్ రాజు నాయక్, బొల్గం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మధ్యాహ్న భోజనం



మధ్యాహ్న భోజనం అందిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ యాటగీత

ఆమనగల్లు, మే 5: ధాన్యం అమ్మడానికి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు సొంత ఖర్చుతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాటగీతానర్సింహ తెలిపారు. సోమవారం ఆమనగల్లు మార్కెట్ యార్డులో మధ్యాహ్న భోజనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు మధ్యాహ్నం రైతులకు భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీశైలం, నాయకుడు యాట నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ నేతల పరామర్శ

కేశంపేట, మే 5 : మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన జంగం శేఖరయ్య (63) అయ్యగారు మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్‌తోపాటు బీఆర్‌ఎస్ నేతలు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో శేఖరయ్య నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఇరుపాక్షి, శ్రీశైలంను ఓ దార్చి మనోధైర్యం కల్పించారు. శేఖరయ్య అయ్యగారి మరణవార్త తెలుసుకున్న రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు బెంగళూరు, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పి.అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, నవీన్‌కుమార్, జమాల్‌ఖాన్, మన్మథరెడ్డి, వెంకటయ్య, రా మకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితులకు రిమాండ్

**అడ్డా కూలీలే లక్ష్యంగా పలు దోపిడీలు**

చేవెళ్లటౌన్/చేవెళ్ల రూరల్, మే 5 : అడ్డా మీద పాలమూరు కూలీలను లక్ష్యంగా చేసుకుని దారి దొపిడీలకు పాల్పడిన ఇద్దరు నిందితులను చేవెళ్ల పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు డిటెక్టివ్ సీఐ ఉపేందర్ తెలిపారు. వరంగల్ జిల్లా గూడూర్ మండలం చందుర్‌గూడెం గ్రామానికి చెందిన సంపంగి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన పిట్టాల వెంకటమల్లు అడ్డా మీది కూలీలకు పని కల్పిస్తామని నమ్మిస్తూ దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. చేవెళ్ల నందిగామ, షాద్‌నగర్, నల్గొండ, వికారాబాద్, హుజూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో మూడు దోపిడీలు, నాలుగు స్నాచింగ్, రెండు ఆటోమొబైల్ దోపిడీలకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. రాజేంద్రనగర్, శంషాబాద్, చేవెళ్ల, క్రైమ్ టీం బృందాలు గా లింపు చేపట్టి నేరస్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డిటెక్టివ్ సీఐ తెలిపారు.

## రేగడిచిల్కమర్రిలో బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు, మే 5 : కొందుర్గు మండలంలోని రేగడిచిల్కమర్రిలో జరిగిన బండలాగుడు పోటీల్లో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీమైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన రెండో వార్షికోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించడం శుభపరిణామమని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో బంధులాల్, రాజేశ్‌పటేల్, ఈట గణేష్, శివకుమార్, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, నరేందర్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



పోతుగల్‌లో పశువుకు టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

షాబాద్, మే 5: పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్, తిమ్మారెడ్డిగూడ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు జాగ్రతలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు

తుర్కయాంజాల్, మే 5 : దేశవ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొనాలని ఆ శాఖ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి సోమవారం సీఐటీయూ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. కారక్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్, నాయకులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి సమ్మె నోటీసును అందజేస్తున్న సీఐటీయూ నాయకుడు కిషన్

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆదిబట్ల, మే 5 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. తుర్కయాంజాల్‌కు చెందిన జర్పుల మోతీలాల్ (52) లేబర్ కూలీగా పని చేస్తున్నాడు. ఈ నెల 3న ఇంటి నుంచి పని కోసం లేబర్ అడ్డా మీదికి వచ్చాడు. మోతీలాల్ సాగర్ హైవేపై రోడ్డు దాటుతుండగా ఓ ఆటో అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులు


కొందుర్గు, మే 5 : కొందుర్గు మండలంలోని మహదేవ్‌పూర్, చౌదరిగూడ మండలంలోని రేగడిచిల్కమర్రిలో సోమవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను ల్యాడ్ ప్రొటెక్షన్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో తహసీల్దార్లు స్వీకరించారు.కార్యక్రమంలో ఆర్డీవో సరిత, ఆయా మండలాల తహసీల్దార్లు జగదీశ్వర్, రమేశ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పురుషోత్తంరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి రాజారత్నం

కేశంపేట, మే 5 : ప్రభుత్వం ద్వారా మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండల ప్రత్యేకాధికారి రాజారత్నం సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ఆజంఅలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులను అందజేసి మాట్లాడారు. మండలంలోని 13మంది లబ్ధిదారులకు చెక్కులు వచ్చాయన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సహాయం ద్వారా ఎంతో మంది నిరుపేదలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మండల కేంద్రంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ మల్లు రవి - కడ్తాల్, మే 5